

# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

అల్పబుద్ధి కలవానికి అధికారమిచ్చిన దొడ్డవారినెల్ల తొలగగొట్టు అని వేమన ఏనాడో చెప్పారు. ఆ ప్రజాకవి సూక్తిని నేటి వైసిపి పాలకులు నిజం చేశారు.



వాతావరణం
33° 24°- 32° గాలిలో తేమ: 86%
పొడిగానే ఉంటుంది
శని 33° | ఆది 32° | సోమ 32°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# సమరోత్సాహం

## టిడిపికి టానిక్‌గా మారిన చంద్రబాబు వైఖరి

> ఎన్నికలకు ముందు రెండుచేతులతో నమస్కరిస్తూ అభివాదం చేసిన చంద్రబాబు, ఇప్పుడు పిడికిలి బిగించి హెచ్చరికలు చేయడం టిడిపి శ్రేణులకు ఒక టానిక్‌లా మారింది. ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు నుంచి కోరుకుంటున్నది ఇదే.

తెలుగుదేశం పార్టీకి ఎంతో కీలకమైన రానున్న ఎన్నికలలో అధికారం దిశగా పార్టీ యంత్రాంగాన్ని నడపాలంటే చంద్రబాబు కఠినంగా వ్యవహరించాల్సిన అనివార్య స్థితి. ప్రజావేదిక ధ్వంసం, తన ఇంటి గేటును తాళ్లతో కట్టివేసి బయటకు రాకుండా చేయటం, వరదల సమయంలో ఇంటిని ముంచివేసే ప్రయత్నాలు జరగటం, చట్టసభల్లోనూ, బయటా వైసిపి నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగటం, పలువురు నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయటం, పోలీసుకేసులు పెట్టడం, పలుచోట్ల టిడిపి నాయకులు, కార్యకర్తలు హత్యకు గురికావటం, కొంతమంది అధికారుల అసంబద్ధ ప్రవర్తన, అమరావతి రాజధానిని మూడుముక్కలు చేసే ప్రయత్నం, దాని పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్న వారిపై లాటీదార్జి చేయడం, మహిళల పట్ల అమానుష ప్రవర్తన. ఇలాంటి ఎన్నో పరిణామాల పట్ల చంద్రబాబు కలత చెందారు. 4 దశాబ్దాల ప్రజాజీవితంలో ఎన్నడూ లేనివిధంగా చంద్రబాబు తనను తాను మలచుకున్నారు. అన్యాయాలపై గొంతెత్తి అరవటం కాదు. చేయెత్తి హెచ్చరిస్తున్నారు. తన పార్టీ కార్యకర్తల జోలికొస్తే ఖబడ్దార్ అంటూ 'వార్నింగ్' ఇస్తున్నారు. పార్టీ యంత్రాగాన్ని వేధింపులకు గురిచేస్తున్న ప్రత్యర్థి పార్టీ నాయకులు, అధికారులు అందరి చిట్టాపద్దులు నమోదు చేస్తున్నామని, అధికారంలోకి వచ్చాక అందరికీ వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరికలు చేస్తున్నారు. చంద్రబాబుకు ఇప్పుడు పార్టీనే సర్వస్వం. కార్యకర్తలే ప్రాణం. వారి మనోభావాలకు అనుగుణంగానే పార్టీని తీర్చిదిద్దుతున్నారు. పార్టీలో సీనియారిటీ, వ్యక్తిగత ఇష్టాయిష్టాలు, సిఫార్సులు వంటివాటిని ఏమాత్రం పరిగణలోకి తీసుకోవటం లేదు. ఎంత పెద్ద నాయకుడినైనా పక్కన పెట్టేందుకు సంకోచించటం లేదు. ఎదురొడ్డి పోరాడే వారే బరిలో నిలవండి. లేనిపక్షంలో పక్కకు తప్పుకోండి అంటూ స్వంత పార్టీ నాయకులకు కుండబద్దలు కొట్టినట్లు స్పష్టం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీని దేశ రాజకీయ యవనికపై దేదీప్యమానం చేసే దిశగా చంద్రబాబు చేస్తున్న కృషి ఫలించాలని తెలుగుజాతి ముక్తకంఠంతో కోరుకుంటోంది.

LISTEN WATCH

**అభిప్రాయం**

టిడిపివైపు యువత ఎక్కువగా ఆకర్షితులు అవుతున్నట్లు భావిస్తున్నారా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 93% | 3% | 4% |

రేపటి ప్రశ్న : ఉద్యోగ సంఘాల నేతలు గవర్నర్‌ను కలవడం సమంజసమేనా?

**కొత్త సొబగులతో చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబో తోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

**చైతన్య దీపిక**



పెద్దసారు, ఫోటోలు ఇంకా ఎక్కడెక్కడ వేయాలా అని పరిశీలిస్తున్నాం!

## సలహాదారుల నియామకం ప్రమాదకరం

ఉద్యోగుల టీఏ, డీఏ కోసం మరో సలహాదారుడిని నియమిస్తారా? అని హైకోర్టు ప్రశ్నించింది. సలహాదారుల నియామకం ప్రమాదకరమైన వ్యవహారమని కోర్టు వ్యాఖ్యానించింది. దేవాదాయశాఖ సలహాదారుడు శ్రీకాంత్ నియామకం, ఉద్యోగుల సలహాదారుడు చంద్రశేఖర్‌రెడ్డి నియామకంపై విచారణ జరిగింది. నిష్ణాతులైన వారినే సలహాదారులుగా నియమిస్తున్నామని, ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోబోయే ముందు సలహాదారుల అభిప్రాయం తీసుకుంటుందని హైకోర్టుకు ఏజీ తెలిపారు. మెరిట్స్‌పై వాదనలు వినిపిస్తామని ఏజీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇష్టారీతిన సలహాదారులను నియమించడంపై హైకోర్టు మండిపడిన విషయం తెలిసిందే. వివిధ శాఖలకు సలహాదారుల నియామకంలోని రాజ్యాంగ బద్ధతను తేలుస్తామని ప్రకటించింది.

ఉత్తరాంధ్ర పేజీ 2



రైతుల వద్ద ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలి

రాష్ట్రీయం పేజీ 7



వచ్చేది టిడిపి ప్రభుత్వమే: మాజీ ఎమ్మెల్యే అనిత

ప్రజావాణి పేజీ 9



జగన్ పాలనలో అథ:పాతాళానికి విద్యా ప్రమాణాలు: జవహర్

తెలంగాణ పేజీ 14



12 బిసి కులాలకు ఎన్నికల్లో టికెట్లు: కాసాని

చైతన్యరథం
https://www.telugudesam.org/



అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎన్టీఆర్ పాలించారు. ఎన్నో సంస్కరణలు చేశారు. పింఛన్లు, మహిళలకు ఆస్తిహక్కు రిజర్వేషన్లు, పటేల్ పట్వారీ వ్యవస్థలను రద్దు చేశారు.

– బొజ్జలి చిరంజీవులు, మాజీ ఎమ్మెల్యే

పట్టించుకోండి

డిమాండ్

## రైతుల ధాన్యాన్ని ప్రభుత్వమే పూర్తిగా కొనుగోలు చేయాలి

నాతవరం మండలంలో రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అనకాపల్లి జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు కరక సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు నాతవరం తహసిల్దార్‌కు టిడిపి నేతలతో కలిసి వినతిపత్రం అందజేశారు. స్థానికంగా ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా చోడవరం తదితర ప్రాంతాల్లో గల మిల్లులకు రైతుల ఖర్చులతో తరలించడం దారుణమన్నారు.

మహానేత

## ఎన్‌టిఆర్‌కు నక్కపల్లిలో ఘన నివాళి

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండె చప్పుడని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు, పాలూరు నియోజక వర్గ ఇన్చార్జ్ గుమ్మిడి సంధ్యా రాణి అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలోని శివరాంపురం, జీగిరాం గ్రామాల్లో వేరువేరుగా నిర్వహించారు. మొదట శివరాంపురం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ఇది సత్యం

## నిరుపేదల గుండెల్లో ఎన్టీఆర్ స్థానం పదిలం

పేదల పాలిటి దేవుడిగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నంద మూరి తారక రామారావు ను కొలుస్తారని జిల్లా పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. ఎస్ ఎస్ ఆర్ పేట గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నిరుపేదల గుండెల్లో ఎన్టీఆర్ కొలువై ఉన్నారని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా నిరుపేదలకు బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు



# ఎన్నికలు ఎప్పుడొచ్చినా టిడిపి విజయం తథ్యం

- బాబు–పవన్ కలయికతో వైసిపికి బీపీ
- మాజీ మంత్రి బండారు సత్యనారాయణ

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి విజయం తథ్యమని, దీనిని ఎవరూ ఆపలేరని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ధీమా వ్యక్తం చేశారు. వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కలయికతో వైసిపి నాయకులకు బీపీలు పెరిగిపోతున్నాయన్నారు. పవన్ కల్యాణ్, చంద్రబాబు చాలా స్పష్టతతో ఉన్నారని, ఈ కలయికను ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రెండు పార్టీలు కలిసి 145పై చిలుకు సీట్లు సాధించడం ఖాయమన్నారు. టిడిపి తెచ్చిన సంస్కరణలు, సాధించి ఘనత నేటి యువతకు తెలియజెప్పేందుకే యువనేత లోకేశ్ 'యువగళం' పేరిట పాదయాత్ర చేపట్టనున్నారన్నారు. ప్రతిపక్షాల పర్యటనలను అడ్డుకునేందుకు బ్రిటీష్‌నాటి జీవో తేవడం వైసీపీ పాలకులను తగదన్నారు. టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి భర్నికాన బాబూరావు, టీడీపీ మండల అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మీనాయుడు, మాజీ అధ్యక్షుడు గండి ముత్యాలనాయుడు, పీలా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఖాతాదారుల ప్రమేయం లేకుండా నగదు ఎలా మాయం?

ఖాతాదారుల ప్రమేయం లేకుండా వారి ఖాతాల నుంచి నగదు ఎందుకు మాయమవు తుందని ఎస్‌బిఐ కవిటి బ్రాంచ్ మేనేజర్ అశోక్ చక్రవర్తిని ఎమ్మెల్యే బెందాళం అశోక్ నిలదీశారు. ఇటీవల ఈ బ్రాంచ్‌కు చెందిన ఖాతాదారుల నగదు పోయిన విషయం తెలి సిందే. దీనిపై బాధితులు ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన బ్యాం కుకు వెళ్లి మేనేజర్‌తో మాట్లా డారు. నగదు పోవడాన్ని అరికట్ట లేమా అని ప్రశ్నించారు. ఈ విషయంపై మేనేజర్ సమాధాన మిస్తూ 'బ్యాంకు ఖాతాల్లో నగదు పోతున్నట్లు ఇటీవల ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు.

డిమాండ్

## ప్రభుత్వమే భద్రత కల్పించాలి

వాటిని తాము ఎన్‌పీసీఐకి పంపుతున్నామని, తనిఖీ చేసిన అనంతరం బాధితుల ఖాతాల్లో నగదు తిరిగి జమ చేస్తామని చెప్పారు. ప్రభు త్వమే చొరవ చూపి బ్యాం కుల్లో డబ్బులకు భద్రత కల్పించాలని ఎమ్మెల్యే బెందాళం అశోక్ డిమాండ్ చేశారు.



LISTEN

ఎన్‌టిఆర్ 27వ వర్ధంతి సందర్భంగా ఎచ్చెర్ల హెడ్ క్వార్టర్స్‌లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన యువ నాయకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు తదితరులు



## రైతుల వద్ద ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలి

రైతుల కల్లాల్లో ధాన్యం నిల్వలు పేరుకు పోతున్నాయని వాటిని వెంటనే కొనుగోలు చేయాలని శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు డిమాండ్ చేశారు. నందిగాం మండలం, సైబాడలో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తుండగా నర్సిపురంలో కాసేపు ఆగి, రైతులు చెప్పిన కష్టాలు విన్నారు. ఖరీఫ్ సీజనులో ఆరు గాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి కష్టాలు పడుతున్నా మని ఈ సందర్భంగా రైతులు తెలి పారు. వారం రోజుల నుండి ఆర్బీకేలు తేమ శాతం కొలవడం లేదని, మిల్లర్ల టార్గెట్ పూర్తి కావడంతో కొనుగోలు నిలుపు చేశారన్నారు. దీనిపై ఎంపీ స్పందిస్తూ ఫోన్లో జేసితో మాట్లాడారు. తక్షణం ధాన్యం కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు ధాన్యం కొనుగోలు చేయకపోతే అంతా ఏకమై పోరాడుదామని పిలుపునిచ్చారు. ఆయన వెంట అజయకుమార్, మళ్ల బాలకృష్ణ, పోలాకి చంద్రశేఖరరావు ఉన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

సీఎం జగన్ రైతు ద్రోహి. రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం నడుస్తోంది. రైతుల వద్ద ధాన్యం నిల్వలు ఉంటే అర్ధాంతరంగా ధాన్యం కొనుగోళ్లు నిలిపివేయడం దారుణం.
- నిమ్మల రామానాయుడు, పాలకొల్లు ఎమ్మెల్యే



సంక్షిప్తం

గుర్తు తెచ్చుకుందాం

## తెలుగువారి ఖ్యాతిని చాటిచెప్పిన మహనీయుడు

తెలుగు వారి ఖ్యాతి ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు దివంగత నందమూరి తారక రామారావు అని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు అన్నారు. రామారావు 27వ వర్ధంతి సందర్భంగా నరసాపురం రాయిపేటలోని మాధవ నాయుడు కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. అటు సినీ, ఇటు రాజకీయ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యక్తి ఎన్టీఆర్‌ని నివాళులర్పించారు.

జ్ఞాపకాలు

## ఎన్టీఆర్ సేవలు అభినందనీయం: నేతల నివాళి

దివంగత నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి పెదపాడు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహాలకు టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు .అప్పట్లో ఎన్టీఆర్ చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను కొనియాడారు. నేడు నేడు ఉన్న పరిస్థితికి వ్యత్యాసం ఇప్పుడు స్పష్టం అవుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాల దగ్గర పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో నివాళులర్పించారు.

గుర్తింపు

## ఎన్‌టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

జంగారెడ్డిగూడెం మండలంలోని శ్రీనివాసపురంలోఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దాసరి శ్యామ చంద్ర శేషు మాట్లాడుతూ దేశంలోనే సంక్షేమానికి కొత్త అర్థాన్ని ఇచ్చి బడుగు బలహీన వర్గాల రాజకీయ ఆర్థిక ఎదుగుదలకు మార్పులు చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. ఈ సందర్భంగా 15 మంది రక్తదానం వేయడం సంతోషమని, ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# 10 కోట్ల తెలుగువారి గుండె చప్పుడు ఎన్‌టీఆర్: సీతారామలక్ష్మి

-రక్తదానం చేసిన కార్యకర్తలు
-ఘన నివాళులర్పించిన నేతలు

తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. భీమవరం టిడిపి కార్యాలయంలో రేవు వెంకన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళి అర్పించారు. భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం తెలుగుయువత ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని జిల్లా పార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి ప్రారంభించారు. సీతారామలక్ష్మీ మాట్లాడుతూ రూ. 10 కోట్ల మంది తెలుగువారి గుండెచప్పుడు అన్న ఎన్టీఆర్ అని నివాళులర్పించారు.



LISTEN

భీమవరంలో జరిగిన కార్యక్రమాలలో రాష్ట్ర నాయకులు పార్థసారథి, కోళ్ల నాగేశ్వరరావు, మహిళా విభాగం నుండి మాదాసు కనకదుర్గ, సయ్యద్ నసిమాబేగం, ఎండీ షబీనా, జి.పద్మ, మామిడి శెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న సైకో స్టార్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలి

మాయమాటలతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న సైకోస్టార్ జగన్మోహనరెడ్డికి ప్రజలు బుద్ధిచెప్పాలని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పిలుపునిచ్చారు. ఈదులగూడెంలో ఎన్టీఆర్ విగ్రహ పునః ప్రతిష్ఠ వర్ధంతి కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్లు బిగించి బాదుడే బాదుడుకు సైకో రంగం సిద్ధం చేశాడన్నారు.తాడేపల్లి ప్యాలెస్‌లో సైకోతోపాటు సజ్జల కలసి సాయంత్రానికి జెట్యాక్స్ లెక్కలు చూసుకోకపోతే వారికి నిద్రపట్ట దన్నారు. రూ. 10 వేల కోట్ల పంచాయతీల నిధులను జగన్ మింగేశాడని ఆరోపించారు.

నివాళి

## నిడదవోలులో ఎన్టీఆర్ వర్ధంతి

దేశ విదేశాల్లో తెలుగువారి కీర్తి ప్రతిష్టలను చాటిచెప్పిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పెరవలి, నిడదవోలులో జరిగిన కార్యక్రమాల్లో బూరుగుపల్లి శేషారావు పాల్గొని నివాళులర్పించారు.

అరాచకాలు

## వైసిపి అన్యాయాలపై న్యాయస్థానమే ప్రజలకు అండ

వైసీపీ ప్రభుత్వం అన్యాయంగా కేసులు పెడుతూ అమాయకులను జైలుకు పంపుతుంటే న్యాయస్థానమే ప్రజలకు అండగా నిలుస్తోందని దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. అరస్టయి రిమాండులో ఉన్న పెదవేగికి చెందిన బొల్లికొండ శ్రీనివాసరావును పరామర్శించేందుకు జైలుకి వచ్చారు. అర్ధరాత్రి ఇంట్లో ప్రవేశించి భయభ్రాంతులకు గురిచేసి తప్పుడు కేసులతో జైలుకు పంపించారని బాధితుని భార్య ప్రభాకర్‌కు గోడు వెళ్ళబోసుకుంది. ఆమెను, ఆమె కుమారుడ్ని ఓదార్చిన ప్రభాకర్ వైసీపీ ప్రభుత్వ విధానాలపై తీవ్రంగా ధ్వజమెత్తారు.



LISTEN

ఈదులగూడెంలో ఎన్టీఆర్ విగ్రహ పున:ప్రతిష్ఠ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమస్యలపై పాలకులకు చిత్తశుద్ధి లేదు. పాలన మరిచి ఎప్పుడూ ప్రతిపక్షాలపై పగను పెంచుకోవడమే సీఎం జగన్, వైసిపి నాయకులకు చెల్లింది.

-గద్దె రామ్మోహన్, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే

# ఎన్టీఆర్ కలగన్న రామరాజ్యం చంద్రన్నతోనే సాధ్యం

మార్గదర్శకుడు

తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్క తెలుగువారి బాధ్యత అని టిడిపి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర (నాని) అన్నారు. ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోవెలమూడి నాని మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలోనే కాకుండా తెలుగు ప్రజలు ఎక్కడ ఉంటే అక్కడ అందరూ ఆరాధ్య దైవంగా భావించే వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని, ఎన్టీఆర్ కన్న రామరాజ్యం చంద్రన్నతోనే సాధ్యమని, అందుకు ప్రజలందరూ పూర్తిస్థాయి సహకారాలు అందించాలని కోరారు. అనంతరం నియోజకవర్గంలోని ఎన్టీఆర్ స్టేడియం సిబ్బందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్, మిర్చియార్డు మాజీ చైర్మన్ వెన్న సాంబశివారెడ్డి, కార్పొరేటర్లు కొమ్మినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'అన్న' ప్రసాదం

## పేదలకు అన్నదానం

గుంటూరులోని ముత్యాలరెడ్డి నగర్, సాయిబాబా రోడ్డు, జిల్లా కోర్టు, కొరిటెపాడు, పట్టాభిపురం, మారుతి నగర్, గుజ్జనగుండ్ల, నల్లచెరువు ప్రాంతాల్లో అన్నదానం చేశారు. వందల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నివాళి

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా భారీ అన్నదానం

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండలం కోర్నెపాడు గ్రామంలో గురు వారం భారీ అన్నదానం చేశారు. టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ మాకినేని పెద్ద రత్తయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంజలి

## గుంటూరులో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు

గుంటూరు 40వ డివిజన్‌లోని పెదపలకలూరులో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు జరిగాయి. 600 మందికి అన్నదానం చేశారు. టిడిపి జెండాను డాక్టర్ మాకినేని పెదరత్తయ్య ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాతిరెడ్డి లక్ష్మారెడ్డి, రాజశేఖరరెడ్డి, కల్లూరి శ్రీనివాసరావు, గింజూపల్లి వెంకటేశ్వరరావు, గుంటూర్ రూరల్ మండల అధ్యక్షుడు ఇమ్మడి లీలా మల్లేశ్వరరావు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

ఆగ్రహం

## కొడాలి నాని కవ్వింపు చర్యలకు దిగడం దారుణం

గుడివాడలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలను చెడగొట్టేందుకు పెయిడ్ ఆర్టిస్టులతో కొడాలి నాని కవ్వింపు చర్యలకు పాల్పడటం అతని నీచస్థితికి నిదర్శనమని టిడిపి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడివాడలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఓపక్క జూనియర్, మరోపక్క సీనియర్ ఎన్టీఆర్, అవసరమైనప్పుడు రంగా ఫొటోలతో మాయ చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.



LISTEN

ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో భాగంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, అనంతరం అన్నదానాన్ని ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు



LISTEN

విమానాశ్రయ విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోయిన వారిని ఆదుకోవాలంటూ గన్నవరంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నినాదాలు చేస్తున్న విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులు

సేవా నిరతి

## వినుకొండలో టిడిపి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా టిడిపి వినుకొండ నియోజకవర్గం ఆధ్వర్యంలో స్థానిక గంగినేని కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ శిబిరాన్ని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. నియోజకవర్గంలోని ఈపూరు, శావల్యాపురం, నూజెండ్ల, బొల్లాపల్లి, వినుకొండ మండలం, పట్టణం నుంచి ఎన్టీఆర్ అభిమానులు, తెలుగు యువత, టిడిపి కార్యకర్తలు, నాయకులు పెద్దసంఖ్యలో హాజం య్యారు. 676 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రక్తదానం అంటే ప్రాణదానం అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా లెజెండ్ బ్లడ్ డొనేషన్ డ్రైవ్, ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన శిబిరానికి వందలాదిగా తరలివచ్చి రక్తదానం చేసిన వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తిరుపతి బ్రాంచ్ ఇన్‌చార్జి చెన్నుపాటి రవికుమార్, ఆయన టీం 25 మంది పర్యవే క్షణలో రక్తదాన శిబిరం విజయ వంతంగా జరగటం ఎంతో సంతోష కరమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపివినుకొండ నేతలు పాల్గొన్నారు.

చైతన్యరథం



ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు. ఓ వ్యవస్థ. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎన్టీఆర్ పాలన సాగించారు. ఆయన పాలన ఎన్నో సంస్కరణలకు దారి తీసింది.

- ఏలూరి సాంబశివరావు, ఎమ్మెల్యే, పర్చూరు

https://www.telugudesam.org/

మహానుభావుడు

తెలుసుకోండి

## ఆత్మగౌరవాన్ని చాటిన వ్యక్తి ఎన్టిఆర్

పంగులూరు మండలం బైట మంజులూరు గ్రామంలో టీడిపి వ్యవస్థాపకులు నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 27 వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అద్దంకి టిడిపి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.

వాస్తవం

## సంక్షేమం పుట్టింది తెలుగుదేశం పార్టీతోనే: సురేంద్ర

సంక్షేమం తెలుగుదేశం పార్టీతో పుట్టిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి సురేంద్ర అన్నారు. ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం గ్రామం బస్టాండ్ సెంటర్‌లో టిడిపి ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి, పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా పలువురు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.

ఆశాభావం

## వైసిపి నుంచి టిడిపిలో చేరిన 10 కుటుంబాలు

స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కందుకూరు పట్టణంలో జరిగిన కార్యక్రమంలో లింగసముద్రం మండలం చినప వని గ్రామానికి చెందిన 10 కుటుంబాల వైసీపీని వీడి నియోజకవర్గ టీడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. వారందరికీ కండువాలు కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే టిడిపిని గెలిపించాలని ఆయన కోరారు.




LISTEN

ఒంగోలులో ఎన్‌టీఆర్‌కు సంబంధించిన పుస్తకాన్ని విడుదల చేస్తున్న ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి దామచర్ల జనార్ధన్, ఇతర టిడిపి నాయకులు

# రాష్ట్రం బాగుపడాలన్నా, కష్టాలు తీరాలన్నా టిడిపి పాలన రావాలి

ఇదేం పాలన

జగన్ పాలనలో అన్ని రంగాలు అస్తవ్యస్తమయ్యాయని మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని సోమవారపేటలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈసందర్భంగా అశోక్‌రెడ్డి నాయకులతో ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్రం బాగుపడా లన్నా, ప్రజల కష్టాలు తీరాలన్నా తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రిగా గెలవాలన్నారు. వైసీపీ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక పడుతున్న ఇబ్బందులు, ధరల పెరుగుదలను ప్రజల నుంచి తెలుసుకున్నారు. బీసీ కార్పొ రేషన్ పేరుతో నిలువునా మోసగించారన్నారు. సోమవారపేటలో చేనేత కార్మికు లున్నా వారికి ఎలాంటి రుణాలు, సబ్సిడీలు కల్పించలేదన్నారు. దీంతో వారు వలస వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి జరగాలంటే మళ్లీ చంద్రబాబు పాలన రావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. వైసీపీ పాలకులను వచ్చే ఎన్నికల్లో ఓటుతో తరిమి కొట్టాలని, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని అశోక్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బొరెడ్డి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటల నరసింహ,పూనూరు భూపాల్‌రెడ్డి, గాజుల వి శ్వనాథం, అరుణ్‌కుమార్, రా ము, రోషన్‌బాబు, సైదులు,బాషా పాల్గొన్నారు.

తెలుసుకోండి

## సంక్షేమం పేరుతో దోపిడీ పాలన

సంక్షేమం పేరుతో వైసిపి నేతలు దోచుకుంటున్నారని ముత్తముల విమర్శించారు. రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, నిత్యావసరాల ధరలు ఆకాశన్నంటు తున్నాయని తెలిపారు. వృద్ధులకు పింఛన్లు తొలగించడం దారుణమని తెలిపారు.



LISTEN

లింగసముద్రం మండలం, చినపవని గ్రామానికి చెందిన 10కుటుంబాల వారు వైసిపిని వీడి కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు.

## ప్రజలే దేవుళ్లన్న యుగపురుషుడు ఎన్‌టి రామారావు

సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అన్న నినాదంతో టిడిపిని స్థాపించిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు అని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చంచలబాబు యాదవ్ తెలిపారు. మండల కేంద్రమైన జలదంకిలోని స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు పులుగుంట మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 27వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పార్టీని స్థాపించి వెంటనే అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఒక్క ఎన్టీఆర్‌కే సొంతమన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



అభివృద్ధిని మరిచి ప్రభుత్వం అవినీతికి ప్రాధాన్యమిస్తోంది. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ప్రతిపక్షాలపై కక్ష కట్టి పగ సాధిస్తోంది.

- పయ్యావుల కేశవ్, ఉరవకొండ ఎమ్మెల్యే

## సంక్షిప్తం

విజ్ఞాపన

### తెలుగు గంగ చివరి ఆయకట్టు వరకూ సాగునీరివ్వాలి

తెలుగు గంగ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన రైతులతో కలిసి వెలుగోడు తెలుగు గంగ జలవనరుల శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ రైతులు మూడేళ్లు పంటలు నష్టపోయారని, మార్చి 10వ తేదీ వరకు తెలుగు గంగకు సాగు నీరు అందించాలని, లేకపోతే పోరాడతామని హెచ్చరించారు.

నిరసన

### అనంతపురం రూరల్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీలోని గణేష్ నగర్‌లో గురువారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. అనంతపురం రూరల్ మండలం కన్వీనర్, బూత్ కన్వీనర్ శ్వేత, పాపంపేట రామాంజనేయులు, నాగార్జున, తిరుపాల్ తదితరులు ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు.

ఆందోళన

### ఉద్యోగాల భర్తీలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు

ఉద్యోగాల భర్తీ విషయంలో జగన్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ఇటీవల ట్రిపుల్ ఐటీలో ఉద్యోగుల భర్తీ బాధ్యతలను శ్రీనివాస ఏజెన్సీకి ఎలా ఇచ్చారని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. అనంతపురంలోని టిడిపి కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా వైసిపి నాయకుల అనుచరులకు ఉద్యోగాలు ఇస్తున్నారని ఆయన మండిపడ్డారు.



LISTEN

ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో కర్నూలు జిల్లా కోడుమూరుకు చెందిన రంగు రవిశంకర్‌కు సిలికాన్ లెదర్ ఫుట్‌ను అందజేస్తున్న నారా భువనేశ్వరి

సాయంగా..

### నారా భువనేశ్వరి దాతృత్వం వ్యక్తికి లెదర్ ఫుట్ అందజేత

ప్రమాదంలో కాలు విరిగి నడవలేని పరిస్థితిలో ఉన్న ఓ వ్యక్తికి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె నారా భువనేశ్వరి రూ.2 లక్షల విలువ చేసే సిలికాన్ లెదర్ ఫుట్‌ను ఉచితంగా అందజేశారు. కర్నూలు జిల్లా కోడుమూరు ఐ-టీడిపి ఉపాధ్యక్షుడు రంగు రవిశంకర్‌కు గతంలో జరిగిన ప్రమాదంలో కాలు విరిగింది. లెదర్ ఫుట్ కొనే స్థోమత లేని ఆయన కోడుమూరు టిడిపి ఇన్‌చార్జి ఆకెపోగు ప్రభాకర్‌ను కలిశారు. ఆయన చొరవతో సమస్యను నారా భువనేశ్వరి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె స్పందించి ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఫుట్‌ను అందజేశారు.

# దొంగ ఓట్ల గురించి వైసిపి నాయకులు మాట్లాడటం విడ్డూరం

దొంగ ఓట్లకు బ్రాండ్ అంబాసిడర్ వైసిపినే: టిడిపి నాయకుడు నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి

కుప్పంలో చాలావరకు బోగస్ ఓట్లు ఉన్నాయన్న వైసిపి మాటలపై టిడిపి నాయకుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. తిరుపతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అసలు దొంగ ఓట్లకు బ్రాండ్ తెచ్చిందే వైసిపి అని, గత కుప్పం మున్సిపల్ ఎన్నికలు, తిరుపతి ఉప ఎన్నికల్లో తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి దొంగ ఓటర్లను తీసుకొచ్చారని గుర్తుచేశారు. ఎన్నికలకు భయపడి ఏకగ్రీవం చేసుకునే వైసిపి కూడా ఓట్లు, ఓటర్లు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. పుంగనూరులో నిజమైన ఓటర్లు ఓటు వేయకుండా అడ్డుకునే వైసిపి నాయకులు బోగస్ ఓట్ల గురించి మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. కుప్పంలో నిజమైన ఓటర్లు ఉన్నారు కాబట్టే ప్రతిసారీ చంద్రబాబును ఘనంగా గెలిపిస్తున్నారని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఆయనకే పట్టం కడుతున్నారని ఆయన తెలిపారు. వైసిపికి గెలిచే దమ్ము లేక ఇలాంటి ఆరోపణ చేస్తోందని, అర్థంలేని ఆరోపణలతో ప్రతిపక్షాలను దెబ్బతీయాలని చూస్తోందన్నారు. బోగస్ ఓట్లు ఉంటే ఎవరికైనా ఫిర్యాదు చేయవచ్చని, టిడిపి దేనికైనా రెడీ అన్నారు.

వర్ధంతి

### ఓటమి భయంతోనే

ఓటమి భయంతోనే టిడిపి నాయకులపై వైసిపి నేతలు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని కిషోర్ కుమార్‌రెడ్డి అన్నారు. చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూడలేకే ఇలాంటి మాటలు అంటున్నారన్నారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా అనంతపురం రూరల్ పాపంపేట పంచాయతీలో టిడిపి నేతల పర్యటన

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్నాను. సైకో సిఎంను ఇంటికి పంపేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేద్దాం.

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి





LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట మండలం పాల్మాన్ పేట. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలు వివరిస్తున్న అనిత, టిడిపి నాయకులు.కార్యకర్తలు.

హౌస్ అరెస్టు

## ఎన్నిసార్లు హౌస్ అరెస్టు చేస్తారు

మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావును పోలీసులు ఎన్నిసార్లు హౌస్ అరెస్టు చేస్తారని చిన్న నందిగామ గ్రామ టిడిపి అధ్యక్షులు మన్నం వెంకట్రావు ప్రశ్నించారు. గురువారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ, గొల్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయం కు సంబంధించి తల్లి కొడుకు గొడవపెట్టిన వైనం రాష్ట్ర వ్యాప్తంగా చూస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు సభలకు జనం లక్షలాదిగా తరలివస్తున్నారని ఆయన అన్నారు.



సహాయం

## టిడిపి కార్యకర్తలకు ఆర్థిక సాయం

అనారోగ్యంతో బాధపడుతున్న నలుగురు కార్యకర్తలకు కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆర్థిక సహాయం అందించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా వలేటివారిపాలెం మండలం కొండసముద్రం గ్రామంలో గురువారం నాగేశ్వరరావు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో బాధపడుతున్న మన్నం సుబ్బారావు, నల్లమోతు పద్మ, తాటిపర్తి మాతమ్మలను గుర్తించి పరామర్శించారు.

ధీమా

## వచ్చేది టిడిపి ప్రభుత్వమే: మాజీ ఎమ్మెల్యే అనిత

టీడీపీ మరలా అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని. అందుచేతనే తమ నేత చంద్రబాబు పర్యటనకు విశేషమైన స్పందన లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే అనిత చెప్పారు. గురువారం నక్కపల్లిలో ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనించారని, అందుకే చంద్రబాబు వెంటే జనం ఉంటున్నారని చెప్పారు. బాబు ఏ యాత్ర చేసిన ఊహించని రీతిలో జనం తరలివస్తున్నారన్నారు. భవిష్యత్ టీడీపీదే అన్నారు. జగన్ పాలనలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. లోకేశ్ తలపెట్టిన 'యువగళం' పాదయాత్రను అడ్డుకోవడానికే జీవో 1 తీసుకొచ్చారన్నారు. చీకటి జీవోలతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరన్నారు. చివరకు గెలిచేది న్యాయమే అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు సిఎం కావాలని కోరుకుంటున్నారన్నారు.

గ్రావెల్ మాఫియా

## మన్నుపై అక్రమార్కుల కన్ను

### ప్రభుత్వ భూముల్లో రేయింబవళ్లు తవ్వకాలు పట్టించుకోని అధికారులు, ప్రభుత్వం

నెల్లూరు జిల్లాలో గ్రావెల్ మాఫియా రెచ్చిపోతోంది. అక్రమంగా ఎర్రమట్టిని కొల్లగొట్టి తరలించి సొమ్ము చేసుకుంటోంది. స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలు, కొందరు అధికారుల సహకారంతో అక్రమార్కులు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా దందా సాగిస్తున్నారు. మళ్లీ అవకాశం వస్తుందో లేదో అన్నట్లు దోపిడీకి పాల్పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, అటవీ చెరువు.. ఇలా తేడా అన్నదే లేకుండా భారీ యంత్రాలతో భూమిని గుల్ల చేస్తున్నారు. అలాగని ఇదంతా దొంగచాటుగా సాగుతున్న వ్యవహారమనుకుంటే పొరబడినట్లే.. నిత్యం అధికారులు తిరిగే మార్గంలోనే వందలాది టిప్పర్లతో బరి తెగించి.. తరలించడం.. జిల్లాలో పరిపాలన తీరుతెన్నులకు అద్దం పడుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావలి, కోవూరు నియోకవర్గాలు గ్రావెల్ మాఫియాకు చిరునామాగా మారాయి. స్థానిక ప్రజాప్రతినిధులకు సన్నిహితంగా ఉండేవారే ఈ దందా నిర్వహిస్తుండటంతో... అధికారులు అటువైపు కన్నెత్తి చూసేందుకే భయపడుతున్నారు. కావలి రూరల్ మండలం రుద్రకోటలో లాటరైట్‌ను గత కొన్ని నెలలుగా లూటీ చేస్తున్నారు. అడ్డుకున్న స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. నిత్యం మూడు భారీ యంత్రాలతో తవ్వి.. వందల సంఖ్యలో టిప్పర్లతో తరలిస్తున్నారు. బోగోలు మండలంలో జాతీయ రహదారి పక్కనే గిరిజనులకు చెందిన భూమిలో జువ్వలదిన్నె పోర్టుకు తరలింపు పేరుతో భారీ గుంతలు తవ్వారు. కోవూరు నియోజకవర్గంలో కలిగిరి రిజర్వాయర్ కట్టను నాశనం చేస్తున్నారు. నెల్లూరు నగరంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో విచ్చలవిడిగా లేఅవుట్లు పుట్టుకొస్తున్నాయి. వీటిలో మెరక వేసేందుకు గ్రావెల్ అవసరం. దీన్ని ఆసరాగా చేసుకున్న అక్రమార్కులు.. ముందస్తుగా లేఅవుట్ల యజమానులతో మాట్లాడుకుని.. వందల టిప్పర్లతో రోజుల వ్యవధిలో మట్టిని తరలిస్తున్నారు.

## మెరుగైన పాలన టిడిపితోనే సాధ్యం

మెరుగైన పాలన సాధించాలంటే టిడిపితోనే సాధ్యమవుతుందని బండారు సత్యానందరావు అన్నారు. డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం దేవరపల్లి శివారు తిమ్మప్పదొడ్డి (పితానివారిపాలెం) కి చెందిన సుమారు 25 మంది గురువారం వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. పార్టీకోసం కష్టపడి పనిచేసే వారందరికీ తగిన గుర్తింపు ఇచ్చే పార్టీ టిడిపి అని. మీకు ఏకష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ, నేను అండగా వుంటానని హామీ ఇచ్చారు.



LISTEN

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బండారు సత్యానందరావు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1940



కృష్ణంరాజు జయంతి. సినీ రాజకీయ రంగాలలో రాణించారు. కేంద్ర మంత్రిగానూ సేవలు అందించారు.




చైతన్యరథం

శుక్రవారం, 20 జనవరి 2023

1923 100 2023

పుట్టినరోజు



కథానాయకుడు

1965లో విడుదలైన 12 చిత్రాలలో 9 చిత్రాలు విజయవంతమవగా 8 చిత్రాలు శతదినోత్సవాలు జరుపుకున్నాయి. ఒకే సంవత్సరంలో ఇన్ని విజయాలు సాధించిన కథానాయకుడు అన్న ఎన్.టి.ఆర్.

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## రైతన్నల నెత్తిపై మరో అదనపు బండ

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అమలు చేసిన ఎంత మంచి పథకమైన ఆగిపోవల్సిందే. ఇదే జగన్ సర్కార్ లక్ష్యం. పథకం అమలు నిలిచిపోతే చివరకు నష్టపోయేది ప్రజలే. వారు రైతులు కావచ్చు సామాన్య జనులు కావచ్చు. వారు ఎన్ని ఇబ్బందులు పడ్డ జగన్‌కు అక్కరలేదు. టిడిపి ప్రభుత్వం పథకం మాత్రం ఆగిపోవాలి అంతే. అందుకు మరో ఉదాహరణ ఎత్తిపోతల పథకాలు. జగన్ సీఎం కాగానే వాటి నిర్వహించే యాజమాన్య సంఘాలను రద్దు చేశారు. మూడున్నరేళ్లుగా నిధులు ఇవ్వకుండా ఎత్తిపోతల పథకాలను నిర్వీర్యం చేశారు. వాటికయ్యే విద్యుత్ ఖర్చులు మొత్తం రైతులపై మోపే విధంగా ఆలోచన చేస్తున్నారు. ఎత్తిపోతల పథకాల్లో ప్రభుత్వ బాధ్యత ఏమీ లేకుండా రైతులే నిర్వహించుకోనేలా ఆదేశాలు జారీ కానున్నాయి. ఏళ్ల తరబడి నిధులు ఇవ్వకపోవడంతో ఎత్తిపోతల పథకాలు శిథిలావస్థకు చేరాయి. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో విజయవంతమైన విధానాన్ని 1997లో తెలుగుదేశం ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. ఇందులో కీలకమైన నీటి పథకాల విద్యుత్ చార్జీల భారం ఎవరు మోస్తారన్న విషయంలో ఎటువంటి స్పష్టత లేదు. ఈ భారం స్థానికంగా ఉన్న రైతులపైనే పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇప్పటికే రాష్ట్ర విద్యుత్ సంస్థలకు జల వనరుల శాఖ రూ.4 వేల కోట్లు బకాయి పడింది. ఈ భారాన్ని వదిలించుకునేందుకు సాగునీటి యాజమాన్యం నిర్వహణ బాధ్యతలు పేరిట రైతులకు అప్పగించి, విద్యుత్ చార్జీలు, మరమ్మతుల వ్యయ భారాన్ని కూడా వారిపైనే మోపే పథక రచన జరుగుతుంది.

## కార్పొరేషన్లకుజి నిధులు సున్నా

రాష్ట్రంలో ఆర్భాటంగా తామర తంపర మాదిరిగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన వైసీపీ సర్కార్ వాటికి మాత్రం నిధులు మంజూరు చేసే విషయాన్ని మర్చిపోయింది. అనుచర గణాన్ని, వివిధ వర్గాలను సంతృప్తి పరిచేందుకు ఏకాబికిన 50కి పైగా కార్పొరేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నిధుల విషయంలో మాత్రం గుండు సున్న చుట్టడంతో భవనాల అద్దెలు, సిబ్బందికి జీతాలు లేక కార్పొరేషన్లు ఉసూరుమంటున్నాయి. వాటిని ఎలా నిర్వహించాలో తెలియక చైర్మన్లు తలలు పట్టుకుంటున్నారు. టిడిపి ప్రభుత్వం హయాంలో కులాల వారిగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆయా కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారి కోసం ప్రత్యేక పథకాలు రూపొందించి అమలు చేశారు. దానితో ఆయా కులాలకు ఆర్థికంగా చేయూత లభించేది.

## చంద్రబాబు నాయుడు - ఇండియాస్ గ్లోకల్ లీడర్: బ్రిటిష్ సంస్థ ప్రచురణ




శ్రీనివాస ప్రసాద్

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఏనాడో లభించింది. ఇది తెలుగువారందరూ గర్వించాల్సిన విషయం. అధికారం వున్నా, లేకున్నా చంద్రబాబు ప్రతిష్ట ఏనాడూ మసక బారలేదు. 1999లో రెండవ సారి ముఖ్యమంత్రి అయిన అనంతరం చంద్రబాబు విజన్ 2020 పేరుతో ఒక డాక్యుమెంట్ రూపొందించారు. సింగపూర్ మలేషియా వంటి దేశాధినేతలు ఆ డాక్యుమెంట్‌పై అవహేళనగా మాట్లాడారు. విజన్ 2020 డాక్యుమెంట్ కల క్రమేపీ సాకారం అవుతుండటం చూసి ఆయా దేశాధినేతల నోళ్ళు మూత పడ్డాయి. అవహేళన చేసినవారే చంద్రబాబుతో కరచాలనం చేసేందుకు తహతహ లాడారు. రాజకీయపు రంగుటద్దాల నుంచి చూసే వారికి చంద్రబాబు ఔన్నత్యం తెలియక పోవచ్చు. కానీ విశాల దృక్పథంతో చూసే వారికి చంద్రబాబులోని




భవిష్యత్ దార్శనికుడు స్పష్టంగా కనిపిస్తారు. తెలుగుజాతికి గుర్తింపును, గౌరవాన్ని తెచ్చింది ఎన్టీఆర్. దానిని విశ్వవ్యాప్తం చేసింది చంద్రబాబు నాయుడు. ఈ విషయాన్ని స్థానికంగా వుండే మీడియాలో ప్రచురిస్తే దానిపై 'ఎల్లో' మీడియా అనే ముద్ర వేసేవారు. మరి ఇదే విషయాన్ని ఒక ప్రఖ్యాత బ్రిటిష్ సంస్థ తన ప్రచురణలలో ప్రస్తావిస్తే ఏమనుకోవాలి. చంద్రబాబు వ్యక్తిత్వంపై పరిశోధన చేసిన, యువ రచయిత్రి తేజస్విని పగడాల దానిని పుస్తకరూపంలో వుంచారు.చంద్రబాబు ను 'గ్లోకల్ లీడర్' గా అభివర్ణిస్తూ తేజస్విని రచించిన ఆ పుస్తకాన్ని ప్రఖ్యాత బ్రిటిష్ ప్రచురణ సంస్థ బ్లూమ్స్ బెరీ సంస్థ ముద్రించింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అన్ని పుస్తక విక్రయశాలలలో "చంద్రబాబు నాయుడు - ఇండియాస్ గ్లోకల్ లీడర్ " అనే పేరుతో ప్రచురితం అయిన ఆ పుస్తకం విశేషంగా అమ్ముడయింది. ఆంధ్రప్రదేశ్‌ను స్థానికంగా అభివృద్ధి చేయటంతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక స్థానంలో నిలిపారు అంటూ చంద్రబాబును రచయిత్రి తేజస్విని ఆ పుస్తకంలో ప్రశంసించారు.

స్థానికంగా అభివృద్ధి.
ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వంటి రెండు పనులను ఏకకాలంలో చేయటం ద్వారా చంద్రబాబు " గ్లోబల్ ప్లస్ లోకల్ లీడర్, అంటే గ్లోకల్ లీడర్ గా ఎదిగారంటూ రచయిత్రి చాలా చక్కగా విశ్లేషించారు.

చంద్రబాబు నాయుడుపై తెలుగు రచయిత్రి రాసిన ఒక పుస్తకాన్ని ఏదో అనామక సంస్థ కాకుండా ప్రపంచ వ్యాప్తంగా పేరున్న బ్రిటిష్ ప్రచురణ సంస్థ బ్లూమ్స్ బేరీ సంస్థ ప్రచురించటం తెలుగువారందరికీ గర్వకారణమే.

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/



టిడిపి చూసి ముఖ్యమంత్రి జగన్‌కు భయం పట్టుకుంది. చంద్రబాబు సభలకు వస్తున్న జనం చూసి జగన్‌కు మతిభ్రమించింది. వైసిపికి టిడిపి సైన్యం భయపడేదే లేదు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టేలా సమావేశాల్లో ప్రస్తావిస్తా. - రామ్మోహనాయుడు, ఎంపీ

## ఏమన్నారంటే



### అంతులేని అధికార దుర్వినియోగం: దేవినేని ఉమా

సీఎం జగన్ కళ్లలో ఆనందం చూడటానికే పోలీసులు టీడీపీ కార్యాలయాన్ని కూల్చడం వంటి పనులు చేస్తున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమ విమర్శించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి అదే స్థలంలో కార్యాలయం ఉందన్నారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఫిర్యాదు ఇవ్వగానే తొలగించేశారన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం జరగకూడదనే ఇదంతా చేశారని దేవినేని ఉమ విమర్శించారు. పంచాయతీ ట్రాక్టర్‌లో విలువైన వస్తువులు తీసుకెళ్ళే అధికారం ఎక్కడ వుందని ప్రశ్నించారు.



### ముఖ్యమంత్రి జగన్ రైతు ద్రోహి: రామానాయుడు

సీఎం జగన్ రైతు ద్రోహి అని, రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం నడుస్తోందని టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ప్రతిధాన్యం గింజ కొంటానన్న జగన్ హామీ ఏమైందని ప్రశ్నించారు. 2020-21లో 47లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యాన్ని 2022-23లో 37 లక్షల మెట్రిక్ టన్నులకు పరిమితం చేయడం రైతుల్ని నట్టేటముంచడమేనన్నారు. ప్రభుత్వం అన్నదాతలకు న్యాయం చేయకుంటే, 'రైతు కోసం-తెలుగుదేశం' తో జగన్‌కి దిమ్మతిరిగేలా చేస్తామని నిమ్మల హెచ్చరించారు. రైతుల వద్ద ధాన్యం నిల్వలుంటే, ప్రభుత్వం అర్థంతరంగా కొనుగోళ్లు నిలిపేయడమేంటని రామానాయుడు ప్రశ్నించారు.



### జగన్ పాలనలో అథ:పాతాళానికి విద్యా ప్రమాణాలు: జవహర్

జగన్ పాలనలో విద్యా ప్రమాణాలు అథ:పాతాళానికి పడిపోయాయని మాజీ మంత్రి జవహర్ మీడియా అన్నారు. వైసిపి పాలనలో వ్యవసాయ, పెట్టుబడుల, పారిశ్రామిక రంగాలన్నీ నిర్వీర్యమైపోయాయి అన్నారు. విద్యావ్యవస్థను పూర్తి ప్రయోగశాలగా మార్చిన ఘనత జగన్‌దే అన్నారు. 2019లో నీతిఆయోగ్ ఇచ్చిన నివేదిక ప్రకారం విద్యావ్యవస్థలో 19వ స్థానంలో దిగజారడం బాధకరమన్నారు. చంద్రబాబు హయాంలో 3వ స్థానంలో ఉండేదని గుర్తు చేశారు. ఉన్నత విద్య చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రద్దు చేసారని మండిపడ్డారు. చంద్రబాబు సిఎం అయితేనే విద్యావ్యవస్థ గాడిలో పడుతుందన్నారు.



### గెలిపించిన ప్రజలకు మేలు చేయాలి: దేవతోటి నాగరాజు

వైసీపీ దళిత ఎమ్మెల్యేలకు, మంత్రులకు నిజంగా అధికారం ఉన్నట్లయితే, ఈ నెల 23తో పూర్తయ్యే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కాల పరిమితి పొడిగించేలా చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దేవతోటి నాగరాజు పేర్కొన్నారు. వైసీపీ దళిత ఎమ్మెల్యేలు, మంత్రులు సంఖ్యా బలం ఉందని గర్వంగా చెప్పుకోవడం కాదని, తమకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు మేలు జరిగేలా చేయాలన్నారు. సబ్ ప్లాన్ చట్టం, అంబేద్కర్ స్టడీ సర్కిల్ వంటి విషయాలపై దళిత మంత్రులు ఎమ్మెల్యేలు పోరాటం చేస్తే మీకు రాజకీయ రిజర్వేషన్ కల్పించిన అంబేద్కర్ ఆత్మ శాంతిస్తుందని దేవతోటి నాగరాజు పేర్కొన్నారు.



LISTEN

ఇది కుప్పంలోని లేఔట్. ప్రస్తుతం 31 గృహాలు మాత్రమే పూర్తయ్యాయి. గృహ నిర్మాణ సామగ్రి ధరలు పెరగడానికి తోడు ఇసుక కొరత కారణంగా పనులు నెమ్మదిగా జరుగుతున్నాయి.



LISTEN

విశాఖ నగరంలోని రహదారులపై గోతులు ప్రాణాంతకంగా మారుతున్నాయి. నిత్యం భారీ సంఖ్యలో వాహనాలు తిరిగే ప్రధాన మార్గాల్లోనూ ఇదే పరిస్థితి. ఇటీవల గోతుల వద్ద జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు.

# అరటి విలవిల

## నష్టాలతో రైతు కుదేలు

ఆనందం

అరటి సాగు సంక్షోభంలో పడింది. శీతల గాలులకు తోడు అరటి వినియోగం భారీగా తగ్గడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు సైతం నిలిచిపోయాయి. మరో వైపు ముహూర్తాలు లేకపోవడం కూడా ధర పతనానికి కారణమవుతోంది. సంక్రాంతి సందర్భంగా కొంతమేర ఆశాజనకంగా కనిపించినా వెంటనే కొనుగోళ్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో అరటి పంట మీదు దృష్టి పెట్టారు రైతులు. గోదావరి జిల్లాల్లో 2 వేల ఎకరాల్లో అరటి సాగు చేశారు. 9,500 ఎకరాల విస్తీర్ణంలో కర్పూర, పచ్చి పొట్టి అరటి, కూర అరటి పండిస్తున్నారు. కొబ్బరిలోనూ అంతర పంటగా ఎక్కువ మంది రైతులు సాగు చేస్తున్నారు. తణుకు, సత్యవాడ, పెరవలి, చాగల్లు ప్రాంతాల్లో చెరుకు సాగు తగ్గిపోవడంతో అరటిపై దృష్టి సారించారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి తమ కష్టాలను తీర్చాలంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. కర్పూర రకాన్ని పండించేందుకు సుమారు రూ.200 వరకు ఖర్చయితే మార్కెట్‌కు తరలిస్తే రూ.70 లోపే ధర లభిస్తోంది. చక్రకేళి ధర కొంత ఆశాజనకంగా ఉన్నా కర్పూర, బొంత, అమృతపాణి, పచ్చ అరటి వంటి రకాలను పండించిన రైతులు ఆర్థికంగా దెబ్బతింటున్నారు.




చైతన్యరథం
https://www.telugudesam.org/

చేపల వ్యాపారంలోకి దిగాలనుకుంటే తగినంత భూమిని ఎంచుకోవాలి. భవిష్యత్తులో వ్యాపారాన్ని విస్తరించేటప్పుడు అది మీకు ఉపయోపడుతుంది. లేకపోతే ఇబ్బందులు ఎదురవుతాయి.



# మల్లె తోటల్లో అధిక దిగుబడులకు ఆకులకు అడ్డుకట్ట వేయాల్సిందే

సువాసన అందించే పూలలో ముందుగా గుర్తుకు వచ్చే పువ్వు మల్లె. అలంకారానికే కాకుండా ఔషధాలకు కూడా ఉపయోగపడతాయి. అందుకే ఈ పువ్వులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. మల్లె తోటల్లో మొగ్గలు, పూత ఎక్కువ వచ్చేందుకు ఆకుల పెరుగుదలకు అడ్డుకట్ట వేయాలి. ఇందుకోసం నవంబర్ నెల నుంచే మొక్కలన్నీ ఆకులు రాల్చేలా ప్రత్యేక యాజమాన్య పద్ధతులు పాటించాలి. మొదటగా తోటలకు నీరు పెట్టడం నిలిపేయాలి. కొమ్మలన్నిటినీ దగ్గరికి చేర్చి.. తాడుతో గట్టిగా కట్టేయాలి. దీంతో ఆకులు తొందరగా రాలిపోతాయి. లీటర్ నీటిలో 3 గ్రా. పెంటాక్లోరోఫినాల్ లేదా పొటాషియం అయోడైడ్‌ను కలిపి మొక్కలపై పిచికారీ చేయాలి. దీనివల్ల ఆకులన్నీ రాలిపోతాయి. ఇలా ఆకుల పెరుగుదలను నిలిపేయడం వల్ల.. మల్లె తోటల్లో దిగుబడిని మరింతగా పెంచుకోవచ్చు.





పశుపోషణ

## మూగ జీవాలకు పారాసాక్స్ వైరస్: నివారణ చర్యలు

మూతిపుండు వ్యాధి జీవాలను ఎక్కువగా ఇబ్బంది పెడుతుంది. పారాపాక్స్ వైరస్‌తో ఈ వ్యాధి సోకుతుంది. ఈ సూక్ష్మజీవులు చర్మపు పొక్కుల్లో నివాసం ఉంటాయి. జీవాల పెదవులపైనా, నోటిలో గాయాలైనప్పుడు శరీరంలోకి ప్రవేశిస్తాయి.

వ్యాధి లక్షణాలు : వ్యాధికి గురైన జీవాల పెదాలు, ముఖంపైన పొక్కులు కనిపిస్తాయి. వ్యాధి ముదిరేకొద్దీ.. పొక్కులు పెదవులంతా వ్యాపిస్తాయి. ఫలితంగా జీవాలు మేత తీసుకోవడానికి ఇబ్బంది పడతాయి. నాలుగు నుంచి ఐదు నెలల గొర్రెలు, మేక పిల్లలు ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతుంటాయి. పెద్దజీవాల్లో వ్యాధి అంతగా వ్యాపించదు.

చికిత్స : ముందుగా జీవాల నోటిపై ఏర్పడ్డ పుండ్లను పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రం చేయాలి. పశు వైద్యుడిని సంప్రదించి, యాంటీబయోటిక్ మందులను వాడాలి. వ్యాధికి గురైన జీవాలకు తేలికగా అరిగే గంజిని తాగించాలి.

హెల్ప్‌డెస్క్

## బే ఆకు సాగులో మంచి దిగుబడులు పొందాలంటే

బే ఆకు సాగులో మంచి దిగుబడులు పొందాలంటే సేంద్రియాలతో నిండిన పొడి నేల అనుకూలంగా ఉంటాయి. నారు వేయడానికి ముందు పొలంలోని మట్టిని బాగా ఆరబెట్టాలి. కలుపు తొలగించి సేంద్రీయ ఎరువును కలిపి దున్నుకోవాలి. మొక్కల మధ్య 04 - 6 మీటర్ల దూరం నాటుకోవాలి. జాతీయ ఔషధ మొక్కల బోర్డు నుంచి దేశంలోని రైతులకు 30 శాతం వరకు బే ఆకులకు ఆర్థిక రాయితీ ఇస్తారు. తక్కువ భూమి ఉన్న రైతులకు ఈ పంట అనువైనది. ఎందుకంటే ఎకరా పొలంలో 50 మొక్కలు నాటుకుంటే బే ఆకులు ప్రతీ సంవత్సరం రూ.1.50-2.50 లక్షల వరకు ఆదాయం పొందొచ్చు.



పంట ధరలు

| | |
|---|---|
| ఉల్లిపాయలు..................25 | బంగాళాదుంప............... 50 |
| టమోటా......................35 | క్యాబేజీ........................35 |
| పచ్చిమిరపకాయలు.........40 | అల్లం...........................80 |
| బీట్‌రూట్..................... 70 | వంకాయలు....................40 |
| క్యారెట్...................... 80 | దోసకాయ..................... 30 |
| | వెల్లుల్లి........................90 |

## ప్రధాన పంటలను నాశనం చేసే ‘ఓరబాంకి’

పొలంలో ఓరబాంకి నివారణ చర్యలను రైతులు తప్పక చేపట్టాలి. కిందటి పంటలో జొన్న, పత్తి, శనగ, నువ్వులు వంటి పంటలను సాగు చేయడం ద్వారా ఓరబాంకి విత్తనాలు మొలకెత్తుతాయి. అవి మొలకెత్తితే మీరు పండించే ప్రధాన పంట విత్తనాలు సరిగా మొలకెత్తకుండా చేస్తాయి. వాటిని నివారించాలంటే అధిక ఎరువులు, రసాయనాలు చల్లడం, అధిక నీరు అందించడం ద్వారా అవి మరణించే అవకాశాలున్నాయి. మీరు ఆలస్యం చేస్తే మాత్రం ఆ మొక్కలు మరింత బలపడతాయి. అప్పుడు మీరు చేనులో గుంటుక, గొర్రు తోలించడం ద్వారా అవి తొలగిపోతాయి. దీని ద్వారా ఖర్చు పెరిగే అవకాశం ఉంది. ముందుగానే జాగ్రత్త తీసుకుంటే రైతులకు ఖర్చు తగ్గుతుంది. ప్రధాన పంట ఎదిగే దశలోనే మీరు సరైన యాజమాన్య పద్ధతులు చేపట్టాలి. లేదంటే అవి కలుపు మొక్కలుగా మారి, ప్రధాన పంటలపై ప్రభావం చూపుతాయి.



జాతీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రం పేరును తమిళనాడు కాకుండా 'తమిళగం' అని పిలవడం సబబే. గవర్నర్ రవి చేసిన వ్యాఖ్యల్లో తప్పేముంది. ఇది అసలు సమస్యగా భావించడం లేదు.

- అన్నామలై, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు




# ప్రపంచానికి రక్షణనిచ్చిన భారత్ మోదీపై బీజేపీ ప్రశంసల జల్లు

పధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచ భవిష్యత్తుకు భారత్ రక్షణగా నిలిచిందని బీజేపీ మోదీని అభినందించింది. కోవిడ్, రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో ప్రదర్శించిన భారతదేశ బలం, సామర్థ్యాల గురించి ప్రపంచం ఇప్పుడు తెలుసుకుందని బీజేపీ చేసిన రాజకీయ తీర్మానంలో పేర్కొంది. మోదీ మ్యాజిక్ గుజరాత్‌లో అన్ని రికార్డులను బద్దలు కొట్టిందని తీర్మానంలో పేర్కొంది. బీజేపీ జాతీయ కార్యవర్గం ఆమోదించిన రాజకీయ తీర్మానం ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల వర్షం కురిపించింది. ఆయనను దేశానికే కాకుండా ప్రపంచానికి కూడా అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడుగా అభివర్ణించింది. ప్రధాని మోదీ నేతృత్వంలో జీ20, షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) వంటి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సంస్థల చైర్మన్‌గా భారత్‌కు స్థానం లభించడం దేశ చరిత్రలో 'కొత్త అధ్యాయాలను' లిఖించిందని పేర్కొంది. మానవాళిని రక్షించడం, పర్యావరణం, ప్రకృతిని పరిరక్షించడంలో భారతదేశం ప్రపంచానికి నాయకత్వం వహిస్తోందని తీర్మానం పేర్కొంది. ప్రధాని మోదీ 'శక్తిమంతమైన, దూరదృష్టి' నాయ కత్వంలో, భారతదేశం నిర్ణయా త్మక, దూరదృష్టి, బలమైన దేశంగా నిలిచిందని తీర్మానంలో ప్రశంసిం దారు. మంగళవారంతో ముగిసిన రెండు రోజుల సమావేశం, పార్టీ కీలక సంస్థాగత సంస్థ, దాని జాతీయ కార్యవర్గం ఆమోదించిన తీర్మానాన్ని బుధవారం బీజేపీ విడుదల చేసింది.

నేరం ఘోరం

## మంత్రి అజయ్ మిశ్రా కుమారుడి బెయిల్‌కు నో

లఖింపూర్ ఖేరీ హింస కేసులో కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కుమారుడి బెయిల్ పిటిషన్‌ను యూపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో వ్యతిరేకించింది. జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జేకే మహేశ్వరిలతో కూడిన ధర్మాసనానికిఉత్తరప్రదేశ్ అదనపు అడ్వకేట్ జనరల్ గరిమ ప్రసాద్ వాదిస్తూ నేరం అత్యంత ఘోరమైనదన్నారు.



జంపింగ్

## పంజాబ్ కాంగ్రెస్‌కు మరో ఎదురు దెబ్బ

పంజాబ్‌లో కాంగ్రెస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ సీనియర్ నేత, పంజాబ్ మాజీ రాష్ట్ర ఆర్థిక మంత్రి మన్‌ప్రీత్ సింగ్ బాదల్ బీజేపీ తీర్థం పుచ్చుకు న్నారు. 'అంతర్గత కుమ్ములాటలు, ఫ్యాక్షనిజంతో నిండిన కాంగ్రెస్‌లో ఉండలేను. మోదీ సర్కార్ హయాంలో దేశం ఆర్థికంగా ఎంతో పురోగమించింది' అని బాదల్ వ్యాఖ్యానించారు.



గుర్తింపు

## ఎన్‌డీఆర్‌ఎఫ్‌కు మోదీ ప్రశంసలు

జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్‌ఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం శుభాకాంక్షలు తెలిపారు.అత్యంత సవాలుగా ఉన్న పరిస్థితుల్లో ప్రజలకు సహాయం చేసే ప్రయత్నం ప్రశంసనీయం అన్నారు.ఎన్‌డిఆర్‌ఎఫ్ విపత్తులపై స్పందించే ప్రధాన కేంద్ర ఏజెన్సీ. ఇది 17వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటోంది.

నిర్లక్ష్యం

## ముంబై-గోవా హైవేపై ట్రక్కు, వాన్ ఢీ: 9 మంది మృతి



మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లాలో ముంబై-గోవా హైవేపై గురువారం ఉదయం వేగంగా వస్తున్న ట్రక్కు వ్యాన్‌ను ఢీకొనడంతో కనీసం తొమ్మిది మంది మృతి చెందగా, ఒక చిన్నారి తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ముంబైకి 130 కి.మీ దూరంలో ఉన్న రాయ్‌గఢ్‌లోని రెపోలి గ్రామ సమీపంలో తెల్లవారుజామున 4.45 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. బాధితులు, బంధువులందరూ వ్యాన్‌లో రత్నగిరి జిల్లాలోని గుహగర్ పట్టణానికి వెళ్తున్నారని పోలీసు సూపరింటెండెంట్ సోమనాథ్ ఘర్గే తెలిపారు. ట్రక్కు ముంబై వైపు వెళ్తోందని తెలిపారు. బాధితులు గుహగర్‌లోని హెద్వీ గ్రామ నివాసితులని ఆయన తెలిపారు.

అజాగ్రత్త

## ప్రయాణికులను వదిలేసి టేకాఫ్ అయిన విమానం

అమృత్‌సర్ విమానాశ్రయంలో 35 మంది ప్రయాణికులను వదిలి సింగపూర్‌కు వెళ్లే విమానం షెడ్యూల్ కంటే గంటల ముందు ఎలా బయలుదేరిందనే దానిపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ విచారణకు ఆదేశించింది. వాస్తవానికి రాత్రి 7.55 గంటలకు బయలు దేరాల్సిన స్కూట్ ఎయిర్‌లైన్ ఫ్లైట్ తర్వాత ఏవియేషన్ రెగ్యులేటరీ అథారిటీ దర్యాప్తు ప్రారంభించింది. బుధవారం అమృత్‌సర్ విమానాశ్రయం నుంచి బయలుదేరే సమయానికి కంటే ముందే అంటే మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

మిస్టర్ స్పీకర్, అణచివేత ఎక్కడా జరిగినా మేము సహించబోము. కానీ గౌరవ సభ్యుడు ప్రతిపాదించిన (నరేంద్ర మోడీ) పాత్ర చిత్రణతో నేను ఏకీభవించటంలేదు.

– రిషీ సునాక్, బ్రిటన్ ప్రధాని





LISTEN

ఆఫ్ఘన్ వైపు నుండి కాల్పులు జరిపిన రెండు సంఘటనలలో, కనీసం ఏడుగురు పౌరులు, ఒక ఆఫ్ఘన్ సైనికుడు మరణించారు.

# పాక్‌లో పెరుగుతున్న ఉగ్రదాడులు నలుగురు సైనికుల మృతి

పాకిస్థాన్‌లో ఉగ్రదాడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ఉగ్రవాదుల చేతుల్లో సైనికుల మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. ఉగ్రవాదం బూచితో భారత్‌తో పాక్ ఆడుకుంటోందో అదే బూచి నేడు పాక్‌ను మింగేస్తోంది. ఒకవైపు ఆర్థికమాంద్యం, మరోవైపు ఉగ్రభూతం పాక్‌కు నిద్రపట్టకుండా చేస్తున్నాయి. బలూచిస్థాన్‌లో పాకిస్థాన్ బలగాలపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో నలుగురు జవాన్లు మరణించారు. సరిహద్దు వెంబడి పెట్రోలింగ్ చేస్తున్న భద్రతా బలగాల కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకోవడానికి మిలిటెంట్లు కాల్పులకు తెగబడ్డారు. పాకిస్తానీ భద్రతా బలగాల కాన్వాయ్‌పై బుధవారం ఇరాన్‌తో సరిహద్దు వెంబడి అల్లకల్లోలమైన బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో ఉగ్రవాదుల దాడికి గురైంది. సరిహద్దు ఘర్షణల తాజా సంఘటనలో నలుగురు సైనికులు మరణించారు. పాకిస్థాన్ నైరుతి బలూచిస్తాన్ ప్రావిన్స్ ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్‌లతో సరిహద్దులను పంచుకుంటుంది. పాకిస్థాన్ ఆర్మీ మీడియా విభాగం ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పీఆర్) ప్రకారం, బలూచిస్తాన్‌లోని పంజ్‌గూర్ జిల్లాలో పాకిస్తాన్-ఇరాన్ సరిహద్దు నుంచి ఉగ్రవాద చర్యతో సమయంలో భద్రతా సిబ్బంది మరణించారు. సరిహద్దు వెంబడి సైనికులు గస్తీ నిర్వహిస్తున్న ముకాబ్ సెక్టార్‌లో కాల్పులు జరిగాయని పేర్కొంది. సరిహద్దు వెంబడి పెట్రోలింగ్ చేస్తున్న భద్రతా బలగాల కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకోవడానికి మిలిటెంట్లు ఇరాన్ నేలను ఉపయోగించారని, ఇరాన్‌ను తమ వైపున ఉన్న ఉగ్రవాదులను వేటాడాలని కోరినట్లు పేర్కొంది. గతంలో కూడా, ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య ఘర్షణల తర్వాత తఫ్తాన్, పంజ్‌గూర్‌లోని సరిహద్దు మూసివేయబడింది. అలాంటి రెండు ఘటనలు 2021లో జరిగాయి. గత ఏడాది డిసెంబరులో నమోదైన రెండు ఘటనలతో బలూచిస్థాన్‌లోని చమన్ ప్రాంతంలో, ఆఫ్ఘనిస్థాన్‌తో సరిహద్దు క్రాసింగ్‌ల వద్ద పాకిస్థాన్ సమస్యలను ఎదుర్కొంది.

ఎన్నికలు

## న్యూజిలాండ్ ప్రధాని రాజీనామా: అక్టోబర్‌లో ఎన్నికలు

న్యూజిలాండ్ ప్రధాని జసిండా ఆర్డెర్న్ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆమె గురువారం ప్రకటించారు. తాను ఫిబ్రవరి ఏడో తేదీనుంచి పదవిలో కొనసాగడం లేదని ఆమె తెలిపారు. అక్టోబర్ 14న జరగనున్న సార్వత్రిక ఎన్నికల వరకు ఆమె శాసనసభ్యురాలిగా కొనసాగుతారు.



## ఉక్రెయిన్‌కు నాటో దేశాల భారీ ఆయుధాలు

నాటో దేశాలు ఉక్రెయిన్ కోసం కొత్త భారీ ఆయుధాలు అందించనున్నాయి. అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ శుక్రవారం జర్మనీలోనిలోని రామ్‌స్టెయిన్ సైనిక స్థావరంలో నాటో కూటమిలోని మొత్తం 30 మంది సభ్యులు సహా దాదాపు 50 దేశాలతో సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారు. అనేక మిత్రదేశాలు ఈ నెలలో కైవ్‌కు తమ సైనిక మద్దతును పెంచే ప్రణాళికలను ప్రకటించాయి.

## మంత్రి తొలగింపునకు ఇజ్రాయెల్ కోర్టు ఆదేశం

పన్ను మోసానికి పాల్పడిన సీనియర్ మంత్రి ఆర్యే డెరీని తొలగించవలసిందిగా ఇజ్రాయెల్ సుప్రీంకోర్టు ఆదేశించింది.ప్యానెల్‌లో ఉన్న 11 మంత్రి న్యాయమూర్తుల్లో పదిమంది ఆయనకు వ్యతిరేకంగా తీర్పు వెలువరించారు. ప్రధాని బెంజమిన్ నెతన్యాహు న్యాయవ్యవస్థను తన నియంత్రణలోకి తెచ్చుకోవాలని చూస్తున్న నేపథ్యంలో దేశమంతా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో న్యాయస్థానం తీర్పును ఆయన ఏ మేరకు అమలు చేస్తారో చూడాల్సి ఉంది.



ఆఫ్ఘన్‌లోని మజార్-ఇ-షరీఫ్ సమీపంలోని బాల్క్ ప్రావిన్స్‌లోని నహర్-ఇ-షా-ఇ-జిల్లాలో చలిగాలులకు గత మంగళవారం 70 మంది మరణించారు. ఆఫ్ఘన్‌లో గడ్డకట్టే విధంగా చలిగాలులు వీస్తున్నాయి. జనవరి 10 నుంచి కాబూల్, అనేక ఇతర ప్రావిన్సులలో చలిగాలుల మధ్య జనం విలవిలలాడుతున్నారు.

ధీమా

## అనుమానం లేదు, మాదే విజయం: పుతిన్

ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా విజయం సాధిస్తుందనడంలో సందేహం లేదని రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతిన్ అన్నారు. ఈ సందర్భంగా తన మిలటరీని ఆయన ప్రశంసించారు. ఉక్రెయిన్‌లో రష్యా టాప్ కమాండర్‌ను భర్తీ చేసిన వారం తర్వాత ఆమన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ చర్య గత సంవత్సరం ఉక్రెయిన్‌లో యుద్ధభూమిలో వరుస పరాజయాల అనంతరం ఆయన ఉక్రెయిన్‌లో టాప్ కమాండర్‌ను భర్తీచేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం



"కథానాయకుల్లో ఒకొక్కరిది ఒక్కో పంథా. విజయ్ వారం రోజుల ముందే స్క్రిప్ట్ చూసుకుంటారు. సన్నివేశాలు, డ్యాన్స్ విషయంలో రిహార్సల్స్ చేస్తారు. అదే ఆయన బలం"

– వంశీ పైడిపల్లి, దర్శకుడు



**26** శర్వానంద్ ఎంగేజ్‌మెంట్ జనవరి 26న జరుగనున్నట్లు ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది.



## తుపాకీ పట్టనున్న కీర్తి సురేష్?

గ్లామర్ పాత్రలతోపాటు నటనకు ఆస్కారమున్న చిత్రాల్లో నటిస్తూ మంచి పేరు తెచ్చుకుంది కీర్తి సురేష్. కాగా ఆమె నటిస్తున్న మరో కొత్త సినిమా 'రివాల్వర్ రీటా'. ఫీమేల్ సెంట్రిక్ మూవీగా దర్శకుడు చంద్రూ రూపొందిస్తున్నారు. రెడిన్ కింగ్స్లే మరో కీలక పాత్రను పోషిస్తున్న ఈ చిత్రాన్ని ఇటీవలే ప్రకటించారు. తాజాగా చిత్ర విశేషాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ..నాయిక ప్రధాన చిత్రాలంటే సీరియస్‌గా సాగే సబ్జెక్ట్ ఉంటుందని అనుకుంటారు కానీ ఈ చిత్రం యాక్షన్ కామెడీ జానర్‌లో తెరకెక్కిస్తున్నాం. మధ్య తరగతికి చెందిన యువతి రీటా పాత్రలో కీర్తి సురేష్ కనిపిస్తారు. అప్పటిదాకా సాధారణ జీవితం గడిపే ఆమె ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యాక ఎలా ప్రతిస్పందిస్తుంది. ఆమె తుపాకీ పట్టి ఏం చేసింది? అనేది ఆసక్తికరంగా చూపిస్తున్నాం. మార్చి లేదా ఏప్రిల్‌లో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించబోతున్నాం' అన్నారు.



## "నిర్మాతలకి అమ్మ లాంటిది నిర్మాతల మండలి"

"నిర్మాతలకి అమ్మ లాంటిది నిర్మాతల మండలి. యాక్టివ్ ప్రొడ్యూసర్స్ సహా అందరినీ ఈ సంస్థలోకి తీసుకొస్తాం. ఎప్పట్లాగే మండలి వైభవాన్ని కొనసాగిస్తాం" అన్నారు తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు సి.కల్యాణ్ . హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన కొత్త కార్యవర్గం ఎన్నికలకి సంబంధించిన వివరాల్ని వెల్లడించారు. ఫిబ్రవరి 18న ఎన్నికలు జరుగుతాయని, 1వ తేదీ నుంచి 6 వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఒకొక్క పదవికి ఒక్కరు మాత్రమే పోటీ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మండలి కార్యవర్గం సమావేశమై ఇద్దరు సభ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

# క్రీడలు

భారత్, న్యూజిలాండ్ మధ్య 2వ వన్డే మ్యాచ్ జనవరి 21న జరగనుంది.



## ఎలైట్ గ్రూపులో శుభమన్ గిల్: ఐసీసీ ట్వీట్


ఉప్పల్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన వన్డేలో గిల్ డబుల్ సెంచరీ (208 రన్స్) చేసిన విషయం తెలిసిందే. ఆ ఇన్నింగ్స్‌తో వన్డేల్లో డబుల్ సెంచరీ చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు క్రియేట్ చేశాడు. దీంతో గిల్ ఐసీసీ ఎలైట్ గ్రూపులో 9వ స్థానంలో నిలిచాడు. వన్డే చరిత్రలో డబుల్ సెంచరీ చేసిన 8వ ప్లేయర్‌గా నిలిచాడు. వన్డేల్లో 8 మంది డబుల్ సెంచరీలు చేయగా, అయిదుగురు ఇండియన్లే ఉన్నారు. రోహిత్ ఒక్కడే మూడుసార్లు డబుల్ సెంచరీలతో చెలరేగాడు.

### రేపటి మ్యాచ్‌లు

ఇండియా x న్యూజిలాండ్
(సా.1.30 నుంచి)

# ఉసేన్ బోల్ట్ ఖాతా నుంచి రూ.103 కోట్లు మాయం

పరుగుల వీరుడు, జమైకా స్ప్రింటర్ ఉసేన్ బోల్ట్ ఆర్థిక మోసం బారినపడ్డాడు. ఓ ప్రైవేటు పెట్టుబడుల సంస్థలో బోల్ట్‌కు ఉన్న ఖాతా నుంచి ఏకంగా 12.7 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.103కోట్లకు పైమాటే) మాయమయ్యాయి. ఆ సంస్థకు చెందిన మాజీ ఉద్యోగి ఒకరు నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడి ఈ డబ్బు దోచుకున్నట్లు తెలిసింది. జమైకాకు చెందిన స్టాక్స్ అండ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ (ఎస్ఎస్ఎల్) సంస్థలో బోల్ట్ కొన్నేళ్ల కిందట ఓ పెట్టుబడి ఖాతా తెరిచాడు. రిటైర్మెంట్, లైఫ్‌టైం సేవింగ్స్‌లో భాగంగా ఈ ఖాతాను కొనసాగిస్తున్నాడు. దీనిలో అతడికి 12.8 మిలియన్ డాలర్లు ఉండగా.. జనవరి రెండో వారం నాటికి కేవలం 12000 డాలర్ల బ్యాలెన్స్ మాత్రమే చూపించిందని బోల్ట్ న్యాయవాది వెల్లడించారు. కంపెనీలో జరిగిన మోసపూరిత చర్య వల్ల డబ్బులు మాయమైనట్లు ఆరోపించారు. పది రోజుల్లోగా ఆ డబ్బును తిరిగి ఖాతాలో జమచేయాలని, లేదంటే న్యాయపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అతడి న్యాయవాదులు కంపెనీని హెచ్చరించారు. కాగా.. ఈ మోసాన్ని ఈ నెల ఆరంభంలోనే గుర్తించినట్లు స్టాక్స్ అండ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ తెలిపింది. ఓ మాజీ ఉద్యోగి మోసపూరిత కార్యకలాపాల కారణంగా తమ క్లయింట్స్ ఖాతాల్లో నుంచి మిలియన్ డాలర్ల మొత్తం మాయమైనట్లు జనవరి 12న కంపెనీ ఓ ప్రకటన విడుదల చేసింది. ఉసేన్ బోల్ట్ సహా దాదాపు 30 మంది ఖాతాదారులు డబ్బులు కోల్పోయినట్లు పేర్కొంది. దీనిపై దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేశామని, ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని తెలిపింది. తమ ఖాతాదారుల ఆస్తులను మరింత భద్రంగా చూసుకొనేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొంది. కాగా.. ఈ ఘటనపై జమైకా ఆర్థిక మంత్రి నిగెల్ క్లార్క్ స్పందించారు. ఇది తీవ్రమైన నేరమని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని అధికారులను సూచించారు. ఘటన నేపథ్యంలో ఎస్ఎస్ఎల్ కంపెనీపై చర్యలు చేపట్టారు. కంపెనీ మేనేజ్‌మెంట్ బాధ్యతలను తాత్కాలికంగా ప్రభుత్వ అధికారులు చేతుల్లోకి తీసుకున్నారు.



# తెలంగాణ




నా 37ఏళ్ల రాజకీయ జీవితంలో నేను ఎప్పుడూ వివాదాస్పదం కాలేదు. ఎన్టీఆర్ పిలుపు మేరకు మూడుతరాలుగా రాజకీయాల్లో కొనసాగుతున్నా.
- కంభంపాటి రామ్మోహన్‌రావు, మాజీ ఎంపీ

## సికింద్రాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం

సికింద్రాబాద్ రాంగోపాల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో డెక్కన్ స్పోర్ట్స్ వేర్ మాల్‌లో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది తెలిసిందే. ఆరంతస్తుల ఈ భవనంలో రాత్రివరకు మంటలు ఎగసిపడుతునే ఉన్నాయి. మూడు వైపుల నుంచి 15 ఫైరింజన్లను మోహరించి మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అగ్నికీలలను అదుపులోకి తెచ్చేందుకు రసాయనాలు కూడా వినియోగిస్తున్నారు. కాగా, దట్టమైన పొగ కారణంగా ఇద్దరు అగ్నిమాపక సిబ్బంది అస్వస్థతకు గురయ్యారు. వారిని ఆసుపత్రికి తరలించారు. కాగా, ఇప్పటివరకు భవనంలో చిక్కుకున్న ఐదుగురిని రక్షించారు. భవనంలో ఇక ఎవరూ లేరని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. పక్క భవనాల్లో నివసిస్తున్న వారిని అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. ముందుజాగ్రత్తగా విద్యుత్ సరఫరా కూడా నిలిపివేశారు.





## 12 బిసి కులాలకు ఎన్నికల్లో టికెట్లు: కాసాని

కాసానిని జ్ఞానేశ్వర్ టీడీపీ నాయకులను తెలంగాణ బిసి ఫెడరేషన్ నేతలు గురువారం తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లాపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ కలిసి ధన్యావాదాలు తెలియజేశారు. కాసాని జ్ఞానేశ్వర్ 12 చేతి వృత్తి కులాలకు ప్రధానంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో మొట్టమొదటి సీటు నాయీ బ్రాహ్మలకు కేటాయిస్తామని తద్వారా అసెంబ్లీకి పంపిస్తామని అధికారికంగా పార్టీ కార్యాలయం నుండి ప్రకటించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పటిష్టానికి కార్యక్రమాలు రూపొందిస్తామని కాసాని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయనను వారిని బీసీ ఫెడరేషన్ కుల సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ధన్యవాదాలు తెలుపడం జరిగినది. ఈ బృందంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ చైర్మన్ మహమ్మద్ అహ్మద్ హుస్సేన్, మీడియా కమిటీ చైర్మన్ భాస్కరుడు, రాష్ట్ర సలహాదారు మంగిలిపల్లి శంకర్, ఉపాధ్యక్షులు పూస సత్యనారాయణ, బి లక్ష్మణరావు, కార్యదర్శులు రానా నగేష్ సింగ్, యశ్వంత్ కుమార్ నాయి, రాష్ట్ర మహిళా కమిటీ అధ్యక్షురాలు బాయమ్మ, అప్సర, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పసుపుల వికాస్, దీన, ఠాకూర్ అజయ్ సింగ్, బాబా ఫక్రుద్దీన్, పి రాజమౌళి, లక్ష్మి, రాజు తదితరులు ఉన్నారు.

### సంక్షిప్తం

**మేఘాలయ**

మేఘాలయలో ఈ నెల 31వ తేదీన అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకానుంది. పోలింగ్ ఫిబ్రవరి 27వ తేది నిర్వహిస్తారు. ఓట్ల లెక్కింపు మార్చి 2వ తేది జరుగుతుంది. ఎన్నికల జరిగే స్థానాలు 60.

**త్రిపుర**

త్రిపురలో ఈ నెల 21వ తేదీన అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకానుంది. పోలింగ్ ఫిబ్రవరి 16వ తేది నిర్వహిస్తారు. ఓట్ల లెక్కింపు మార్చి 2వ తేది జరుగుతుంది. ఎన్నికల జరిగే స్థానాలు 60.

**నాగాలాండ్**

నాగాలాండ్‌లో ఈ నెల 31వ తేదీన అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకానుంది. పోలింగ్ ఫిబ్రవరి 27వ తేది నిర్వహిస్తారు. ఓట్ల లెక్కింపు మార్చి 2వ తేది జరుగుతుంది. ఎన్నికల జరిగే స్థానాలు 60.

### అపశ్రుతి

నాగర్ కర్నూల్ జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమంలో అపశృత చోటు చేసుకుంది. నాగర్ కర్నూల్ మండలం దేశి ఇటిక్యాలలో కంటి వెలుగు పరీక్షలు చేసుకుంటూ గుండెపోటుతో మొగులాల్ అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. కంటి చూపు పరీక్షలు నిర్వహిస్తుండగా ఒకసారిగా చాతి నొప్పితో విలవిలాడి కుప్పకూలిపాయాడు



LISTEN

ఎన్టీఆర్ భవన్లో నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ నాయకులు. కార్యక్రమంలో 12 బిసి కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

తొలగింపు

### స్విగ్గీలో భారీగా ఉద్యోగుల తొలగింపు?

స్విగ్గీలో ప్రస్తుతం 6 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ తరుణంలో ఖర్చులను తగ్గించుకునేందుకు ఇప్పుడున్న ఉద్యోగుల్లో 8 నుంచి 10 శాతం మందిని తొలగించాలని యోచిస్తున్నట్లు మార్కెట్ వర్గాల ద్వారా సమాచారం. ఉత్పాదక, ఇంజనీరింగ్, ఆపరేషన్ విభాగాల ఉద్యోగులే ఈ దఫా తొలగింపు ప్రక్రియలో ఎక్కువగా నష్టపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. కంపెనీ పనితీరు సమీక్ష 2022 అక్టోబర్‌లో పూర్తయింది.

జలాశయం

### సచివాలయం క్రింద జలాశయం

తెలంగాణ కొత్త సచివాలయం నిర్మాణం శరవేగంగా కొనసాగుతోంది. కాగా సెక్రటేరియల్‌లో పని చేసే వేలాది మంది ఉద్యోగుల అవసరాలు, ప్రాంగణంలో చెట్లు, పచ్చిక నీటి అవసరాల కోసం భవనం కింద రెండున్నర లక్షల లీటర్ల నిల్వ సామర్థ్యంతో స్టోరేజ్ ట్యాంక్ సిద్ధం చేశారు. ఇది దాదాపు ఓ మినీ రిజర్వాయర్‌లా ఉంటుంది. దీనికి మరో ప్రత్యేకత కూడా ఉండనుంది.